## బలహీన వర్గాలకు లబ్ధి చేకూర్చేలా

# బీఆర్ఎస్ మ్యానిఫెస్టో

- ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సతీమణి ఆల మంజుల




దేవరకద్ర తండాలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే సతీమణి ఆల మంజుల



భూత్పూర్ : 10వ వార్డులో ప్రచారం చేస్తున్న బస్వరాజ్‌గౌడ్


దేవరకద్ర, అక్టోబర్ 28 : సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన బీఆర్ఎస్ మ్యానిఫెస్టో బడుగు బలహీన వర్గాలకు లబ్ధి చేకూర్చేలా ఉందని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సతీమణి ఆల మంజుల అన్నారు. శనివారం మండలంలోని దాడితండా, శివారు తండా, చౌలతండా, వీర్యానాయక్‌తండాల్లో ఎమ్మెల్యే సతీమణి ఆల మంజుల మండల నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు చెప్పే మాయమాటలను ప్రజలు నమ్మరాదన్నారు. సీఎం కేసీఆర్ సహకారంతో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ఎంతో అభివృద్ధి చేశారన్నారు. కారు గుర్తుకే ఓటు చేయాలని కోరారు. అదేవిధంగా బడుగు బలహీన వర్గాల అభివృద్ధే బీఆర్ఎస్ ధ్యేయమని మండలాధ్యక్షుడు జెట్టి నర్సింహారెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్ కార్యకర్తలు గడపగడపకు తిరుగుతూ నియోజకవర్గంలో అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డికి మరో సారి పట్టం కట్టాలని ప్రచారం చేశారు. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే ఆలకు అధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రమాదేవి, మార్కెట్ కమిటీ చైర్మన్ విజయవెంకటేశ్, మండలాధ్యక్షుడు నర్సింహారెడ్డి, సహకార సంఘం అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, రైతు సంఘం మండలాధ్యక్షుడు కొండారెడ్డి, నాయకులు, శ్రీకాంత్ యాదవ్, సత్యం సాగర్, బాలరాజు, భాస్కర్ రెడ్డి, యుగేందర్ రెడ్డి, చల్మారెడ్డి, మహబుబ్‌అలీ, సయ్యద్ జక్కి, నవిన్ గౌడ్ తండా వాసులు తదితరులు పాల్గొన్నారు.



దేవరకద్ర : అజిలాపూర్‌లో ప్రచారం చేస్తున్న నాయకులు

### కొత్తకోటలో..

కొత్తకోట, అక్టోబర్ 28 : సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ఎన్నికల మ్యానిఫెస్టోను గడపగడపకు వివరిస్తూ శనివారం బీఆర్ఎస్ శ్రేణులు విస్తృత ప్ర చారం నిర్వహించారు. మండలంలోని సంకిరెడ్డిపల్లిలో జెడ్పీ వైస్ చైర్మన్ వామన్‌గౌడ్, ఎంపీపీ గుంత మౌనిక ప్రచారం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సుకేశిని, వైస్ చైర్‌పర్సన్ జయమ్మ, సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ వంశీదర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ విశ్వేశ్వర్, ఉమ్మడి జిల్లాల అధికార ప్రతినిధి ప్రశాంత్, బాలకృష్ణ, బాబురెడ్డి, ప్రసన్నలక్ష్మి, సంధ్య, పద్మ, తిరుపతయ్య, కొండారెడ్డి, రాములుయాదవ్, రామ్మోహన్‌రెడ్డి, ఖాజమైనుద్దీన్, వహీద్, మిసేక్, అల్లాభాష, వికాస్, మహేశ్ పాల్గొన్నారు.



కొత్తకోట : సంకిరెడ్డిపల్లిలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ, డీసీసీబీ డైరెక్టర్

### భూత్పూర్‌లో..

భూత్పూర్, అక్టోబర్ 28 : కారు గుర్తుకే ఓటు వేయాలంటూ మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. శనివారం ఆయన మాట్లాడుతూ కారుగుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి గెలిపిస్తే భూత్పూర్ మున్సిపాలిటీతోపాటు, మండలంలోని అన్ని గ్రామాల్లో ఎంతో అభివృద్ధి చెందుతాయని తెలిపారు. అదేవిధంగా బీఆర్ఎస్ మ్యానిఫెస్టో గురించి మహిళలకు, వృద్ధులకు, మండల ప్రజలకు వివరించారు. అదేవిధంగా మండలంలోని కొత్తమొల్గర, పోతులమడుగు, మద్దిగట్ల, గోప్లాపూర్ గ్రామాల్లో ఇంటింటి ప్రచారాన్ని కొనసాగించారు.

కార్యక్రమంలో రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు నర్సింహాగౌడ్, మాజీ సర్పంచులు సత్తూర్ నారాయణగౌడ్, మనెమోని సత్యనారాయణ, నాయకులు గోప్లాపూర్ సత్యనారాయణ, అశోక్‌గౌడ్, సురేశ్‌గౌడ్, ప్రేమ్‌కుమార్, బీమ స్వామి, ముని పాల్గొన్నారు.

---

### ఘనంగా శివపార్వతుల కల్యాణం

కొత్తకోట, అక్టోబర్ 28 : మండలంలోని కానాయపల్లి స్టేజీ సమీపంలో ఉన్న దత్తకోటిలింగేశ్వరాలయంలో శనివారం పౌర్ణమి సందర్భంగా శివ పార్వతుల కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. శివలింగానికి అభిషేకాలు, అర్చనలు, ఏకరుద్రాభిషేకం నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో మహేశ్వర్, శేఖరయ్య, అర్చకులు జగదీశ్, అనిల్ ఉన్నారు.

### శిక్షణా తరగతులు ప్రారంభం

పాలమూరు, అక్టోబర్ 28 : స్థానిక ప్రభుత్వ ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో యోగా శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ్‌కుమార్ తెలిపారు. శనివారం రాష్ట్ర పతాంజలి యోగా శిక్షణ అధ్యక్షుడు శివుడు కళాశాలలో 2సంవత్సరాలపాటు యోగా శిక్షణ నిర్వహించాలని ఒప్పందం కుదుర్చుకున్నారు.

## వాల్మీకి ఆశయ సాధనకు కృషి చేయాలి



దేవరకద్ర : వాల్మీకి జయంతిని నిర్వహిస్తున్న సభ్యులు

దేవరకద్ర/భూత్పూర్/దేవరకద్రరూరల్ (చిన్నచింతకుంట), అక్టోబర్ 28 : సమాజంలోని ప్రతిఒక్కరూ వాల్మీకి మహర్షి ఆశయ సాధనకు కృషి చేయాలని సర్పంచ్ కొండ విజయలక్ష్మి, ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి సతీమణి ఆల మంజుల అన్నారు. శనివారం మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో వాల్మీకి జయంతిని నిర్వహించారు. మండల కేంద్రంలో ప్రసన్న ఆంజనేయస్వామి దేవస్థాన సమీపంలో వాల్మీకి సంఘం మండల నాయకులు వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. భూత్పూర్ మండలంలోని కరివెనలో వాల్మీకి ఆలయంలో వాల్మీకి జయంతిని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శనివారం వాల్మీకి సంఘం నాయకులు ఆలయంలో వాల్మీకి సంఘం అధ్యక్షుడు మల్లేశ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే కౌకుంట్ల, చిన్నచింతకుంట మండల కేంద్రాలతోపాటు పలు గ్రామాల్లో శనివారం వాల్మీకి మహర్షి జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. చింతకుంట మండలంలో పలు గ్రామాల్లో అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ రమాదేవి, వాల్మీకి సంఘం మండలాధ్యక్షుడు హరికృష్ణ, నాయకులు సంతోష్, జెట్టి నర్సింహారెడ్డి, నరేందర్‌రెడ్డి, శ్రీకాంత్‌యాదవ్, బాలరాజు, సత్యంసాగర్, మహబూబ్‌అల్లి, యుగేందర్‌రెడ్డి, చాల్మారెడ్డి, కుర్వరాము, ఆంజనేయులు, నాయకులు తిమ్మన్న, శంకరయ్య, వీరయ్య, కృష్ణయ్య, జానకీరాములు, బాలకృష్ణ పాల్గొన్నారు.



కురుమూర్తి ప్రధాన ద్వారం మూసివేస్తున్న అర్చకులు

### చంద్రగ్రహణం సందర్భంగా ఆలయాలు మూసివేత

దేవరకద్రరూరల్(చిన్నచింతకుంట), అక్టోబర్ 28 : చిన్నచింతకుంట మండలం అమ్మాపూర్ గ్రామ సమీపంలోని కురుమూర్తి స్వామి ఆలయంతోపాటు పలు ప్రధాన ఆలయాలను చంద్రగ్రహణం సందర్భంగా మూసివేశారు. కురుమూర్తి ఆలయాన్ని శనివారం సాయంత్రం అర్చకులు స్వామివారికి పూజలు నిర్వహించిన అనంతరం ప్రధాన ద్వారం మూసివేశారు. తిరిగి ఆదివారం ఉదయం ఆలయ సంప్రోక్షణ అనంతరం స్వామి వారికి అభిషేకాలు నిర్వహించిన తరువాత భక్తులకు దర్శనాలు ఉంటాయని ఆలయ అర్చకులు తెలిపారు.

## గుప్త నిధుల కోసం తవ్వకాలు

మహ్మదాబాద్, అక్టోబర్ 28 : గుప్త నిధుల కోసం గుర్తు తెలియని దుండగులు వ్యవసాయ పొలంలో తవ్వకాలు జరిపారు. స్థానికుల కథనం మేరకు మండలంలోని ముందలితండా గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామమైన లింగాయిపల్లి, తండా మధ్యలో ఉన్న ఆంజనేయస్వామి ఆలయ సమీపంలో శుక్రవారం రాత్రి శుద్ర పూజ లు నిర్వహించి తవ్వకాలు చేపట్టారు. వేరు శనగ పంటకు నీళ్లు పెట్టడానికి వెళ్లిన స్థానిక రైతులు అ క్కడ జరుగుతున్న పూజలు మనుషుల కదలికల ను గమినించి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకో గా నలుగురు వ్యక్తులు అక్కడి నుంచి పారిపోగా మరో నలుగురు పోలీసులకు చిక్కారు. రెండు బైకులు స్వాధీనం చేసుకొని నిందితులను అదుపులోకి తీసుకొని పోలీసులు విచారిస్తున్నారు. ఏడాది కిందట అదే ప్రాంతంలో తవ్వకాలు జరిపినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు.

### ఘనంగా గ్యార్వీ వేడుకలు



దర్గాలో ప్రార్థనలు చేస్తున్న సత్తూర్ బస్వరాజ్‌గౌడ్

భూత్పూర్, అక్టోబర్ 28 : ముస్లింల పవిత్ర పండుగైన గ్యార్వీ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ హాజరై మహబూబ్‌హుసేన్ దర్గాలో ప్రార్థనలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకల్లో మైనార్టీలు ఇబ్రహీం, అహ్మద్, ఖాదర్, అఫ్సర్, యాసీన్, ఖదీర్, జహంగీర్ పాల్గొన్నారు.